తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :228 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 01 ఆదివారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన

## ప్రియాంకాగాంధీ

ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**తిరువనంతాపురం,నవంబర్ 30 తెలుగు వెలుగు:**

ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు.

వివరాలు 12లో

ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు

# రుణమాఫీ



రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ

రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?

బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్

రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు

ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?

మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

అంతరిక్ష రంగంలోనూ


## స్టార్టప్‌లదే జోరు

భారత్ గణనీయమైన పురోగతి

431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం

ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్ 30 తెలుగు వెలుగు:**



భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

## మహా సస్పెన్స్ కంటిన్యూ..


మహారాష్ట్ర సీఎం రేసులోకి మురళీధర్ మోహోల్

సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం


**ముంబై, నవంబర్ 30తెలుగు వెలుగు:**

మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవకాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు.

వివరాలు 2లో



## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్



**ధాకా, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటిషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది. అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ధాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.



## అరవింద్ కేజ్రీవాల్ పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

పాదయాత్రలో కేజ్రీవాల్? నడుస్తుండగా దాడి

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు.

వివరాలు 2లో

మెట్రో ప్రయాణికులకు

## భారీ శుభవార్త

శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..

నేటి నుంచే

మూడు నెలల కాలానికి ఆఫర్లు

**హైదరాబాద్, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది.

వివరాలు 2లో



రైతుబంధును శాశ్వతంగా

## బంద్ పెట్టే కుట్ర

బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు

ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్

కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు.

వివరాలు 12లో



తెలుగు-వెలుగు

## సంపాదకీయం

### తెలంగాణలో ప్రధాన పార్టీలకు
# పంచాయతీ పరీక్ష

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్టు పక్కా సమాచారం. అంతా అనుకున్నట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదలవుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, మూడు దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి. రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకునే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగుతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానికసంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవా లంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి. ప్రస్తుతం, ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను

చూస్తున్నారు. దాంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. కులగణన తర్వాత లోకల్ బాడీల్లో బీసీల రిజర్వేషన్లు పెంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. దాని ప్రకారం కులగణన ప్రక్రియలో భాగంగా సర్వేను దాదాపు పూర్తి చేసింది. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించగా.. జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి బీఆర్ఎస్, బీజేపీని క్షేత్ర స్థాయిలో ఖతం చేయాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ స్కీమ్స్ ను అమలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతు భరోసా సాయం, పెన్షన్లను పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు మహిళలకు నెలకు రూ.2500 అందించే స్కీమ్ ను సైతం అమలు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం నిధుల సమీకరణ, గైడ్ లైన్స్ రూపకల్పనపై అధికారులు ఫోకస్ పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పథకాల లబ్దిదారుల ఓట్లలో స్థానిక సంస్థలపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలన్నది ప్రభుత్వ ఎ÷-లాన్ గా తెలుస్తోంది. రాష్ట్రంలో 32 జిల్లాలు, 538 మండలాల పరిధిలో 12,867 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,67,33,584 ఓటర్లు ఉండగా.. అందులో పురుష ఓటర్లు 82,04,518 మంది, మహిళా ఓటర్లు 85,28,573 మంది, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు 493 మంది ఉన్నారు. ఒక దశలో నాలుగు వేల పంచాయతీల చొప్పున మూడు దశల్లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

### ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు
# రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

**మహబూబ్‌నగర్, నవంబర్ 30**
**తెలుగు వెలుగు:**

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోదీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్లాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

# అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

మొదటి పేజీ తరువాయి

గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ %ఖూ% డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ %ఖూఖవీ% విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా %ఞూ=ూ%, ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

### మెట్రో ప్రయాణికులకు
# భారీ శుభవార్త

మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళు తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.

### అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని
# ద్రవంతో దాడి

మొదటి పేజీ తరువాయి

అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. ఢిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

### మహా సస్పెన్స్
# కంటిన్యూ..

మొదటి పేజీ తరువాయి

ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం హాట్ టాపిక్ గా మారింది. దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగానాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహోల్ స్పందించారు.. (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారేశారు. "సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు..'బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్థరహితం." అంటూ మురళీధర్ మోహోల్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది. బీజేపీ 132 సీట్లు గెలుచుకోగా, దాని మిత్రపక్షాలు %-% ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. మహా వికాస్ అఘాడి కూటమి ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది.. శివసేన 20 సీట్లు, కాంగ్రెస్ 16, శరద్ పవార్ వర్గం) 10 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి.చారిత్రాత్మకమైన ఫలితాన్ని పొందినప్పటికీ, ఓట్ల లెక్కింపు ముగిసిన ఏడు రోజుల తర్వాత మహాయుతి కూటమి ముఖ్యమంత్రిపై నిర్ణయం తీసుకోలేదు. ఏక్‌నాథ్ షిండేను నియమించేందుకు బీజేపీ విముఖత చూపడంతో ఆయన అసంతృప్తితో ఉన్నారని ఊహాగానాలు వ్యక్తమవుతున్నారు. వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే-పాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.. అయితే.. ఫడ్నవీస్ సీఎంగా ఉంటారని.. డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్ ఉంటారంటూ పేర్కొంటున్నారు.. దీనిపై క్లారిటీ రావాలంటే మరో మూడు రోజులు ఆగాల్సిందే..

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

### ధారూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయిస్తాను

### రైతు ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వం

### శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలుగు వెలుగు :**

ధారూర్ మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్ లో ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి విజయ భాస్కర్ రెడ్డి, ఏఐసీసీ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతోష్, పీసీసీ జనరల్ సెక్రటరీ రఘువీరారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్, అమర్ పటేల్, మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు.చైర్మన్ నాయకత్వం లోని పాలకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచిస్తున్నాను.రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే మనందరం అన్నం తింటున్నాం. కోటీశ్వరుడు అయినా పేదవాడు అయినా అందరికీ అన్నం పెట్టేది రైతే.కంప్యూటర్లు, కార్లు ఆకలి తీర్చవు, రైతు పండించిన పంటలే మన కడుపు నింపేది.అలాంటి రైతుకు సేవ చేసే అదృష్టం వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు దక్కింది.కష్టపడి పంట పండించిన రైతుకు వ్యవసాయ మార్కెట్ లో ఎలాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకుని ఆనందంగా ఇంటికి వెళ్ళే విదంగా ఇక్కడ సౌకర్యాలు ఉండాలి.తద్వారా మీకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. రైతుల సంతోషమే మనందరికీ కావల్సింది.ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం.ఈ ఏడాది వర్షాలు మంచిగా కురిసాయి, చెరువులు, ప్రాజెక్టులు అన్ని నిండడంతో వరి సాగు బాగా పెరిగింది.దేశంలో ఇప్పటి వరకు ఎప్పుడూ పండని విదంగా ఈసారి తెలంగాణ రాష్ట్రంలో వానాకాలంలో 67 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. ఇది రికార్డు.దొడ్డు రకాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటుగా గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న రకాలకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది మన ప్రజా ప్రభుత్వం.ధాన్యం కొనుగోలు కోసం 10,547 కోట్లు కేటాయించింది.రేవంత్ రెడ్డి రైతు బిడ్డ, రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు, రైతులకు మేలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో అత్యధికంగా నిధులను కేటాయించారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరం లోనే వ్యవసాయానికి 54,280 కోట్లు ఖర్చు చేసింది.దేశ చరిత్రలోనే ఎన్నడు లేని విదంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగింది.అర్హులైన మిగిలిన రైతులకు కూడా డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ అందుతుంది.ప్రజాప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. గత ప్రభుత్వం మాత్రం లక్ష రూపాయల రుణాలను మాఫీ చేయలేకపోయింది, అది మాటల ప్రభుత్వం ఇది చేతల ప్రభుత్వం.ఒక్క సంవత్సరం లోనే వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్తు కోసం 10,444 కోట్ల సబ్సిడీ ఇచ్చింది.గత ప్రభుత్వం భూస్వాములకు కూడా రైతుబంధు ఇచ్చింది.అర్హులైన రైతులకు మాత్రమే రైతు భరోసా అందించాలనే ఉద్యేశంతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది, త్వరలోనే రిపోర్టు వస్తుంది. అర్హులైన అందరికీ రైతు భరోసా అందుతుంది.ఎవ్వరు బాధపడనక్కర్లేదు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం ఇది.రైతుల కోరిక మేరకే లగచర్ల ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకున్న ఫార్మా విలేజ్ నిర్ణయాన్ని ఉపసంహరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి భేషజాలకు పోకుండా రైతులను గౌరవిస్తూ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. రైతులను గౌరవించిన ముఖ్యమంత్రి ని నేను అభినందిస్తున్నాను.గత ప్రభుత్వంలో రైతులు మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా సంవత్సరాల పాటు నిరాహారదీక్షలు, ఆందోళనలు చేశారు. అయినా రైతులను ఒప్పించకుండా అర్ధరాత్రి వేలమంది పోలీసులతో గ్రామాలను ఖాళీ చేయించి లారీలలో బలవంతంగా తరలించారు. గత ప్రభుత్వం రైతుల విషయంలో అంతటి కఠినంగా వ్యవహరించింది. ఫార్మా విలేజ్ ఏర్పాటుపై ప్రతిపక్షాలు గాయ్ గాయ్ చేయడం రాజకీయం తప్ప ప్రజల మేలు కోరి కాదు. ఫార్మా విలేజ్





ఏర్పాటుతో భూములకు మంచి రేట్లు వస్తాయి, యువకులకు ఉద్యోగాలు వస్తాయి అనే ఉద్యేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారుమూల ప్రాంతంలో ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలనుకున్నారు. ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కాబోతోంది. పరిశ్రమలు వస్తాయి, ఈ ప్రాంతంలోని యువతకు ఉపాధి కలుగుతుంది.ప్రజా ప్రభుత్వం ఏం చేసినా అది ప్రజల మేలు కోసమే, అభివృద్ధిని అడ్డుకునే వారి మాటలను నమ్మవద్దు.గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం.ఇప్పటికే మహిళలకు ఆర్ టీ సి బస్సులలో ఉచిత ప్రయాణం, 500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా అమలవుతున్నాయి.మిగిలిన హామీలను అమలు చేద్దాం అంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోవడం లేదు.గత ప్రభుత్వం కుప్పలు తెప్పలుగా అప్పులు చేసింది. ఏ సంక్షేమ కార్యక్రమం చేద్దామన్నా అప్పులు, వడ్డీలే అడ్డంపడ్తున్నాయి.గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృషించింది.ఏడు లక్షల కోట్ల అప్పు చేసింది, జీతాలు ఇయ్యలేని పరిస్థితి ఉండేది. ప్రజా ప్రభుత్వం వచ్చాక రేవంత్ రెడ్డి దీనిని సరిదిద్దడానికి కష్టపడుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం వస్తుంది.రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 18000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తే అందులో 6500 కోట్లు జీతభత్యాలకు పోతుంది. మరో 6,500 కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ వాయిదాలకు చెల్లించాల్సి వస్తుంది. ఆ అప్పులు లేకపోతే హామీలు అన్ని అమలు అయ్యేవి. ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి.అయినప్పటికీ మాట ఇచ్చాం కాబట్టి హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కష్టపడుతున్నారు. త్వరలోనే మిగిలిన హామీలు కూడా అమలు అవుతాయి.వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత రైతులకు ఎక్కువగా మేలు చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల,రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు నిర్మాణం చేయకుండా వికారాబాద్ జిల్లాకు సాగునీరు రాకుండా చేసింది. బి ఆర్ స్ నాయకులు అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారు.ఇప్పుడు రైతుల ప్రభుత్వం వచ్చింది, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా వికారాబాద్ జిల్లాకు సాగునీరు అందిస్తాను.వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను.గత పదేళ్లుగా నాతో ఉన్న వారందరికీ న్యాయం చేస్తాను.ధారూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయిస్తాను ఎన్నికల సమయంలో వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు నేను ఇచ్చిన హామీలను ప్రతి గడపకు చేరుస్తానని మాట ఇస్తున్నాను.

# జనహృదయ నేత జగపతిరావు పేరు మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలి

### ప్రజలు స్మరించుకునేలా జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్30**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి వెలిచాల సాధన సమితి నేతల వినతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని విప్ ఆది శ్రీనివాస్ హామీ జగపతిరావు పేరిట రెండు అంశాలు నెరవేరేలా కృషి చేస్తాం..ప్రజాసేవయే పరమావధిగా పనిచేసి ఎంతో కీర్తి ప్రతిష్టలు గడించిన జనహృదయనేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత నేత వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టేలా కృషి చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి సిరిసిల్లలో శనివారం వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండీ ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్ ఫెడ్ చైర్మన్ గా పేదలు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి కృషిచేసిన జగపతిరావు, సేవలను ప్రజలు స్మరించుకునేలా కరీంనగర్ నగర పరిధిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జగపతిరావు పేదల కోసం నిరంతరం శ్రమించారని, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఎంతో కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారని విప్




శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాంటి మహనీయుని పేరు మానేర్ రివర్ ఫ్రంట్ కు పెట్టేలా తప్పకుండా శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.అదేవిధంగా పేదల పెన్నిధి మహనీయులు జగపతిరావు పేరును మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రిని సైతం ఒప్పిస్తామని హామీ ఇచ్చారు. జగపతిరావు పేరిట ఈ రెండు అంశాలు నెరవేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా కరీంనగర్లో ఆయన విగ్రహం నెలకొల్పేందుకు 20 గుంటల స్థలం అందించే విషయం సైతం ముఖ్యమంత్రి, ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. జగపతిరావు పేరిట ఈ రెండు అంశాలు అమలయ్యేలా నెరవేరే విధంగా తమ వంతు గా ప్రత్యేక కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెలిచాల సాధన సమితి ప్రతినిధులకు హామీ ఇచ్చారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సైతం జగపతిరావు పేరిట ఈ రెండు అంశాలు అమలయ్యేలా తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలుగు వెలుగు :**

ఆధ్యాత్మిక సేవా మండలి ఆధ్వర్యంలో విశ్వ కళ్యాణం కోసం గత 14 సంవత్సరాలుగా రుద్రాభిషేకం కార్యక్రమం కొనసాగుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు.గిరిధర్ రెడ్డి, సాధన ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో జరిగిన రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గత 30 రోజులుగా జరుగుతున్న మహన్యాస రుద్రాభిషేక మహోత్సవ ముగింపు కార్యక్రమం రేపు రామ మందిరంలో ఉంటుంది కాబట్టి రుద్రాభిషేకం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




## కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ బంద్ పాక్షికంగా కొనసాగింది

**కోమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 30**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ నిర్వహించిన బంద్ పాక్షికంగా కొనసాగింది. జిల్లా లో ఇటీవల బంద్ నిర్వహించడంతో రెండోవసారి రాష్ట్ర వ్యాప్త బందును పూర్తి స్థాయిలో చెయ్యలేకపోతున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ తెలిపారు. పలు చోట్ల విద్యార్థి సంఘం నాయకులతో పాటు ఎస్ఎఫ్ఐ సంఘ నాయకులు బంద్ లో పాల్గొనడం జరిగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా కొన్ని విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.



# నేడు మరో మూడు లక్షల మంది రైతులకు నేడు రుణమాఫీ!

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:నవంబర్ 30**

ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్?నగర్ వేదికగా రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించ నున్నారు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రుణమాఫీ డబ్బులను నేడు విడుదల చేయనున్న ట్లు సమాచారం. దాదాపు 3 లక్షల మంది రైతులకు రూ.3 వేల కోట్లను నాలుగో విడతగా రాష్ట్ర సర్కార్ అందించనుంది. రైతు పండుగ ముగింపు వేడుకల భారీ బహిరంగ సభకు ఇప్పటికే సర్వం సిద్ధమైంది. ఏడాది పాలనపై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలకు సభా వేదికగా ముఖ్యమంత్రి ధీటైన సమాధానం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.మహబూబ్?నగర్ జిల్లా భూత్పూరులో నిర్వహిస్తున్న రైతు పండుగ ముగింపునకు సీఎం రేవంత్ రెడ్డి నేడు హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలోనే అమిస్తా పూర్?లో నిర్వహించే బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు రైతు పండుగ వేడుకలను సర్కారు నిర్వహిస్తోంది.అత్యాధునిక సాగు పద్ధతులు, లాభసాటి పంటలు వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక పోకడలపై కర్షకులకు అవగాహన కల్పించేందుకు 150కి పైగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. మూడో రోజు కార్యక్రమాలు కొనసాగనుండగా, ఉమ్మడి జిల్లా సహా చుట్టు పక్కల జిల్లా నుంచి రైతులను రప్పిస్తున్నారు.హైదరాబాద్ నుంచి హెలికాప్టర్?లో అమిస్తాపూర్ చేరుకోనున్న రేవంత్ రెడ్డి, తొలుత రైతు పండుగ ప్రదర్శనను తిలకిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.



## విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం

## రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరం


### ఫుడ్ పాయిజన్ ఘటనలపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన

### తక్షణమే ఘటనలపై విచారణకు కమిటీ వేయాలి

### గురుకులాల్లో చేరాలంటే భయపడే పరిస్థితి కల్పిస్తున్న కాంగ్రెస్

### కరీంనగర్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**



ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని కరీంనగర్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో గత నెలరోజులుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వంలో చలనంలేదని మండిపడ్డారు. వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని అన్నారు. ఇంత జరుగుతుంటే సీఎం రేవంత్ స్పందిచకపోవడం విడ్డురంగా ఉందన్నారు. తక్షణమే ఘటనలపై విచారణకు కమిటీ వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు గురుకుల పాఠశాలల్లో పర్యటించి విద్యార్థులకు భరోస కల్పించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.తెలంగాణలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంపై ప్రవీణ్ కుమార్ వ్యగ్యంస్త్రాలు సంధించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా విద్యాశాఖమంత్రి లేకపోవడం కాంగ్రెస్ పాలన అసమర్ధతకు అద్దంపడుతుందని నిప్పులు చెరిగారు. విద్యార్థుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా అని నిలదీశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని విద్యాశాఖమంత్రిని నియమిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు.

### ఫుడ్ పాయిజన్ పై ప్రభుత్వం స్పందించాలని

# విద్యాసంస్థలు బంద్ విజయవంతం

### నారాయణఖేడ్ నియోజకవర్గంలో అన్ని మండలలో

### ఎస్ఎఫ్ఐ-ఏఎస్ఎఫ్ బంద్ విజయవంతం

### విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయాలి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 30**

ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్,ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా కో కన్వీనర్ అశోక్ లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు అలాగే సంక్షేమ హాస్టల్స్, గురుకులాలో ప్రభుత్వ పాఠశాల లో రోజు వారీగా ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ప్రభుత్వాలు అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నామ మాత్రమే సందర్శిస్తున్నారని ఫుడ్ పాయిజన్ ఎందుకు జరుగుతుందో దానిపై ఆరా తీయడం లేదని అన్నారు.ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక కమిటీని వేసి హాస్టల్ టూ హాస్టల్ తనిఖీలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం సంబంధించిన నిధులు సక్రమంగా ఇవ్వకపోవడం మరియు పెరిగిన ధరలకు అనుకూలంగా నిధులు ఇవ్వకపోవడంతో నాణ్యమైన భోజనం పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు అద్దె భవనంలో గురుకుల పాఠశాలలు కొనసాగడంతో సరిపడ గదులు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో తరచుగా ఫుడ్ పాయిజన్ జరుగుతున్న పరిస్థితి ఉందన్నారు కావున సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గురుకులాల్లో కొంతమంది విద్యార్థులు మానసిక ఒత్తిడి వల్ల విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్న పరిస్థితి ఉందన్నారు గురుకులాల్లో విద్యార్థులకు కనీసం అవగాహన సదస్సులు నిర్వహిస్తే మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి అవకాశం ఉందని ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉంటుందని అన్నారు గతంలో సంగారెడ్డి జిల్లాలో బీసీ గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థి మృతి చెందిందని నారాయణఖేడ్ నియోజకవర్గం బీబీపేట్ గ్రామంలో హైస్కూల్లో ఫుడ్ పాయిజన్ జరగడం 25 మంది అస్వస్థకు గురైన పరిస్థితి ఉందన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు కోసం అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించి ప్రతి పాఠశాలలో అధిక నిధులుకేటాయించిసౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్ రాజు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు..



## ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ యూజర్స్‌కు భారీ షాక్.. రేపటి నుంచి కొత్త రూల్స్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు వినియోగదారులకు భారీ షాక్ తగిలింది. డిసెంబర్ 1 నుంచి కొత్త రూల్ అమల్లోకి రానుంది. ఇప్పటిదాకా డిజిటల్ గేమింగ్ ప్లాట్‌ఫార్మ్, వ్యాపార లావాదేవీలపై క్రెడిట్ కార్డు ఉపయోగించి పేమెంట్లు చేస్తే రివార్డులు వచ్చేవి. దీంతో క్రెడిట్ కార్డు బిల్లులు ఈజీగా కట్టేవారు. కానీ ఎస్‌బీఐ తాజాగా మార్చిన రూల్స్ ప్రకారం ఇక నుంచి లావాదేవీలపై ఎలాంటి రివార్డ్ పాయింట్లు ఇవ్వదు. అయితే ఈ కొత్త రూల్‌ని కేవలం ఎస్‌బీఐ బ్యాంకు మాత్రమే ప్రకటించింది..




## చిమ్ముల వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా మహా చందనం కార్యక్రమం

### 200,116/-విరాళం దేవాలయకమిటీకి అందజేత

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్ చెరు 24 నవంబర్ 30**

చిమ్ముల వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా మహా చందనం కార్యక్రమం.. గుమ్మడిదల మండల కేంద్రంలో ఇటీవలే నూతనంగా నిర్మించిన హనుమంతుడి దేవాలయంలో శనివారం మాజీ సర్పంచ్ శ్రీమతి శ్రీ లలిత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మహా చందనం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుమారుడు సీజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల విరాళాన్ని గ్రామ పెద్దల సమక్షంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం రామనామస్మరణతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి భాస్కర్ రెడ్డి, మంద బలరాంరెడ్డి, మల్లారెడ్డి, బాలకృష్ణారెడ్డి, సత్యనారాయణ, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, జైపాల్ రెడ్డి ,ఆంజనేయులు యాదవ్, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేష్ గౌడ్, రాము, చాకలి లక్ష్మయ్య ,ఆంజనేయులు, బీరప్ప, భూషణం గౌడ్, సప్పటి భాస్కర్ ,సత్యనారాయణ చారి బాలరాజ్, రాములు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా అష్టలక్ష్మి వైభవ దీపిక ఉత్సవాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం నగరంలో గాంధీచౌక్ శ్రీ వినాయక టెంపుల్ మండపంలో అష్టలక్ష్మి వైభవ దీపిక దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి . లోక కళ్యాణార్థం విశ్వరూప దర్శనం కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . విష్ణు సహస్రనామం ,వెంకటేశ్వర గానామృతం , సౌందర్యలహరి తదితర కార్యక్రమాలు జరిగాయి . పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిలక్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం వేద పండితులు రఘునాథచార్యులు , భరద్వాజ లు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బిజ్జాల దుర్గ , గెల్ల కృష్ణవేణి , కొదుమూరి రాజేశ్వరి , పెనుగొండ జయ , మేళ్లచెరువు శ్రావణి , పైడిమర్రి దేవసేన , లలిత , శశికళ తదితరులు పాల్గొన్నారు .



## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధమైన బిజెపి...

**డిసెంబర్ 2 నుండి ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు..**

**నియోజకవర్గాల్లో బహిరంగ సభలు..**

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గ నేతలు..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

**కరీంనగర్ నవంబర్ 30**

కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని బిజెపి ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి నాయకులు తెలిపారు. శనివారం రోజున కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో జరిగాయి. మానకొండూరు నియోజకవర్గం సమావేశానికి హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి లు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో, 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా పూర్తి చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం , వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి డిసెంబర్ 2 నుండి పోరుబాటకు సిద్ధమవుతుందని తెలిపారు. అందులో భాగంగా రెండవ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా వాహన ర్యాలీలు నిర్వహించి,



అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు చేపట్టినట్లు తెలిపారు. మానకొండూరు బహిరంగ సభ డిసెంబర్ ఐదో తారీఖున ఉంటుందని చెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి, ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, మండల అధ్యక్షులు, కొలిపాక రాజు, శంకర్, అనిల్, గడ్డం అరుణ్, తిరుపతి రెడ్డి, సోన్నాకుల శీను, తిరుపతి , కరీంనగర్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు క్రిరమేష్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు , జిల్లా అధికార ప్రతినిధులు సిద్ధి సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, బల్బీర్ సింగ్, అవదుర్తి శ్రీనివాస్, రతన్, నరహరి లక్ష్మారెడ్డి, అనిల్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కమీషనరేట్ కి 349 నూతన కానిస్టేబుళ్ల కేటాయింపు.

**-శనివారం విధుల్లో చేరిన నూతన కానిస్టేబుళ్లు.**

**-ట్రైనింగ్ ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయింపు.**

**-విధుల్లో చేరే నూతన కానిస్టేబుళ్లకు బ్రీఫింగ్ నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

**కరీంనగర్ నవంబర్ 30**

కరీంనగర్ కమిషనరేట్ కి నూతనంగా భర్తీ అయిన 349 మంది సివిల్ కానిస్టేబుళ్లు పురుషులు- 150 మంది మహిళలు - 86 కాగా , మరియు ఏ ఆర్ కానిస్టేబుళ్లు పురుషులు- 95 మంది మహిళలు - 18 మంది కేటాయించబడ్డారని కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. వారు విధుల్లో చేరేందుకు శనివారంనాడు కమిషనరేట్ లో హాజరయ్యారు.కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి పోలీస్ కమీషనర్ పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలన్నారు. తెలియని విషయాలని సీనియర్ల ద్వారా నేర్చుకోవాలన్నారు. ఇప్పుడు నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల తమ సర్వీస్ లో ఉపయోగపడతాయని అన్నారు.పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ ఎంత కష్టపడ్డారో , ధరించాక అంతే భాద్యతగా వ్యవహరించాలన్నారు.క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు. నిజాయితీగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ట్రైనింగ్ లో వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయించామని పోలీస్ కమీషనర్







తెలిపారు.శనివారం సాయంత్రంలోగా విధిగా కేటాయించబడిన పోలీస్ స్టేషన్లలో విధుల్లో చేరాలని ఆదేశించారు..కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ ,ఏ వో మునిరామయ్య , ఏసీపీ లు శ్రీనివాస్ , విజయకుమార్ ఆర్ ఐ లు రజినీకాంత్ , జానీమియా , కుమారస్వామి , శ్రీధర్ రెడ్డి లు మినిస్టీరియల్ సూపెరింటెండెంట్లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు:

### జిల్లా ఎస్పీ.చెన్నూరి రూపేష్,

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం గురించి వివరిస్తున్న పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ రావు. శనివారం సాయంత్రం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో వచ్చే సంవత్సరం మార్చిలో జరిగే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల ఓటును నమోదు చేసుకునే విధానాన్ని వివరిస్తూ ప్రతి టీచర్ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండే సంఘం పిఆర్టియు అని ,పి ఆర్ టి యు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పిఆర్టియు కూసుమంచి మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎస్. ఆంజనేయులు,యం. సతీష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జివి రమణ, రాజశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు శోభన్ బాబు, సర్వర్ మియా, నాగేశ్వరరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు




## ప్రజాపాలన కళాయాత్రలో సాంస్కృతికసారథి బృందం

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంవత్సరం పూర్తి అవుతున్న తరుణంలో రాష్ట్ర సంక్షేమ పథకాలు,6గ్యారంటీల అమలు పై జిల్లాకలెక్టర్ పమేల సత్పతి,ఆదేశాల మేరకు డిపిఆర్ఓ లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారథి కళాబృందం చొప్పదండి మండలం కోనేరుపల్లి,కాట్నపల్లి,సాంబయ్యపల్లి గ్రామాలలో ప్రభుత్వం సంక్షేమ పథకాలనూ వివరిస్తూ ఆట,పాటలతో అలరించారు కార్యక్రమంలో కళాకారులు దుర్గమురళి,వొళ్ళల వాణి,కైదీ తిరుపతి,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,పుల్ల శ్రావణ్,గసికంటి సంధ్య,పంతంగి అర్చన,చిలుమల రాధా,కంసాని ఉదయ,సోనీ పటేల్,నవాజ్ తదితర గ్రామాల ప్రజలు అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో పెద్దపులి వరుస దాడులతో భయాందోళనలో సిర్పూర్ ప్రజలు

**( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల్లో పెద్దపులి ప్రజలను ఆడలెత్తిస్తోంది. పోతే పులి సంపుతది పోకుంటే అప్పులోడు చంపుతాడు దిక్కుతోచని స్థితిలో సిర్పూర్ ప్రజలు జిల్లాలోని పలు మండలాల్లో పులి వరుస దాడులతో ప్రాణ నష్టం జరుగుతోంది. శనివారం సిర్పూర్ టీ మండలం దుబ్బగూడా గ్రామ శివారులో ఓ రైతుపై పులి దాడి చేసి గాయపరిచింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన సురేశ్ అనే రైతు గ్రామ శివారులోని పత్తి చేనులో పత్తి ఏరుతుండగా అకస్మాత్తుగా పులి దాడి చేసి గాయపరిచిందని వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించామన్నారు.



# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్..,

పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలాకీలకం.
నూతనంగా నియమించబడిన ఎ.ఆర్, సివిల్ కానిస్టేబుల్స్ కు వీక్లీ పెరేడ్..
వీక్లీ ప్రాతిపాదికన వివిధ సెక్షన్, వర్టికల్స్ విభాగాలపైఅవగాహన కార్యక్రమం.
సత్:ప్రవర్తకన కలిగి, ప్రజలలో పోలీసు ఇమేజ్ పెంచే విధంగా విధులు నిర్వహించాలి.
జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )



నాడు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు నూతనంగా నియమించబడిన ఎ.ఆర్ మరియు సివిల్ కానిస్టేబుల్స్ కు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పరేడ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ తెలియజేశారు. ఫిట్నెస్ ను కాపాడుకోవాలని, శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితులలోనైనా తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలం అని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, ఆపదలో స్టేషన్ కు వచ్చిన వారికి మీ మాటతీరు వారిలో ఒక భరోసాను కల్పించాలని అన్నారు. మీ యొక్క ప్రవర్తన ప్రజలలో పోలీస్ యొక్క ఇమేజ్ పెంచే విధంగా ఉండాలన్నారు. వీక్లీ ప్రాతిపాదికన నిర్వహిస్తున్న ట్రైనింగ్ కార్యక్రమంలో పోలీస్ శాఖ పని తీరు, వివిధ సెక్షన్స్, వర్టికల్స్ మరియు నూతన చట్టాల గురించి వివరించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు అన్ని విభాగాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండి ఎలాంటి విధులనైనా సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ నందు సీనియర్స్ తో మరియు అధికారులతో మర్యాదగా నడుచుకోవాలని, అధికారులు చెప్పిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ నందు నివాసం ఉండాలని 24l7 అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఇతర దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు ప్రమాదలకు దారితీసే అవకాశం ఉందని పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ నందు నివాసం ఉండాలని సూచించారు.చెడు అలవాట్లకు, బానిసలు కాకూడదని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఇటు పోలీస్ శాఖకు, అటు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని, అదేవిధంగా జిల్లా పోలీస్ శాఖలో చేరుతున్న సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్.ఐ.లు రామ రావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్, ప్లటూన్ ఇంచార్జ్ లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధకత పై పోస్టర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజరాబాద్ లో శనివారం జాతీయ సేవా పథకం యాంటీ డ్రగ్స్ విభాగము ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగ నిరోధకతపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విభాగం టీ - నాబ్ వారు రూపొందించిన అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించారు..టీ - నాబ్ వారు రాష్ట్రంలోని ఎన్ఎస్ఎస్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో కళాశాల నుండి పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఝాన్సీ రాణి ఈ సందర్భంగా డ్రగ్స్ విద్యార్థులకు చేరుతున్న మార్గాలు, వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేసే మెలకువలు, డ్రగ్స్ కు దూరంగా ఉండే మార్గాలు అనే అంశంపై విద్యార్థులకు వివరించారు..కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విషయంపై సమాజంలో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే ఉద్యమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు...కళాశాల పబ్లిక్ ప్రాంతాలలో డ్రగ్స్ నిరోధకతను సూచించే ప్రత్యేక పోస్టర్లను అంటించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లారెడ్డి , అకాడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ రేణుక, అధ్యాపకులు డాక్టర్ సుమలత, డాక్టర్ మహిపాల్ రెడ్డి, పల్లవి, రమ, మంగమ్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# పదవీ విరమణ సన్మాన కార్యక్రమము

## ప్రభుత్వ ఉద్యోగులు చేసిన సేవలు ఎల్లప్పుడు గుర్తుంటాయి

### జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలుగు వెలుగు :**

సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ కు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ టి. జయశంకర్ పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో సత్కరించి భాజా భజయింత్రులతో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.పదవి విరమణ పొందుతున్న టి. జయశంకర్ పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా భర్తీ హెడ్ కాన్స్టేబుల్,ఏఎస్ఐగా,ఎస్ఐ లుగా పదోన్నతి పొంది పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు పోలీస్ స్టేషన్స్ లలో పలు రకాలుగా విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేసినారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది సహజం టి.జయశంకర్ విధుల పట్ల అంకిత భావముతో ఉండి, సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయం.పదవి విరమణ పొందిన అధికారులకు ఏదైనా అవసరం ఉన్న నేరుగా సంప్రదించి మాట్లాడాలని, సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ నందు విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అని, ఇకముందు అధికారులు తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషలతో గడపలని, పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను అందించడం జరుగుతుంది అని, పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో ఏఓ జ్యోతిర్మని , ఏ ఆర్ డీస్పీ వీరేష్, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ , డిపిఓ సిబ్బంది, పదవి విరమణ పొందుతున్న అధికారుల కుటుంబసభ్యులు,బందుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# తుపాకీతో కాల్చి దారుణంగా హత్య

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అమెరికాలో కాల్పులలో మృతి చెందిన ఖమ్మం రూరల్ మండలం , రామన్నపేట గ్రామానికి చెందిన నా స్నేహితుడు నూకారపు కోటేశ్వరరావు , వాణి దంపతుల గారి కుమారుడు నూకారపు సాయితేజ ను ఒక స్టోర్ లో వుండగా దుండగులు తుపాకీతో కాల్చి దారుణంగా హత్యచేసారు, వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తురీ , తెలుగుదేశం పార్టీ కొండబాల కరుణాకర్ , ఖమ్మం జిల్లా




# ఖేడ్ మున్సిపాలిటీ 6వ వార్డులో పర్యటించిన

## ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్ .

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 30**

నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పర్యటించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ వార్డులోని మురికికాలువలు, విద్యుత్ స్తంభాలు మరియు ఇతర సమస్యలను నారాయణఖేడ్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు వార్డ్ అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మోహీద్ పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి మజర్, అహ్మద్ పటేల్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వార్డ్ అధికారులు పండరి, నయిమ్, వినయ్, కాలనీ వాసులు ఖుదూస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి స్వాగతం పలికిన

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏఐసిసి సీనియర్ పరిశీలకుడిగా జార?ండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి కి విజయాన్ని అందించి నేడు రాష్ట్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు..





# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి.

## పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**కొడిమ్యాల:నవంబర్30(తెలుగు వెలుగు).**

మార్చి నెల నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అయిన గ్రాటివిటీ , కముటేషన్ ,జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్ , సంపాదిత సెలవుల పేమెంట్స్ కొరకు నెలల తరబడి వేచి చూడవలసి వస్తుంది అని వెంటనే చెల్లించాలని పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యల్లా అమర్నాథ్ రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ కొడిమ్యాలలో పనిచేస్తున్న కర్ర నరేందర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ పదవి విరమణ కార్యక్రమానికి శనివారం రోజున ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డిఏలు, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని వారు కోరారు.317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని వారు కోరారు.ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని,ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడతాయని వారన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి విధి నిర్వహణలో ఎంతోమంది పేద విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దారని వారన్నారు.అనంతరం నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర మల్యాల. మండల విద్యాధికారి జయసింహారావు పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాజీ ప్రధానోపాధ్యాయులు మల్లేశం అనుపమ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.రాజమల్లయ్య ఉపాధ్యాయలు విద్యార్థిలు పాల్గొన్నారు.







# ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతం చేయాలి:

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**శంకర్పల్లి మున్సిపాలిటీనవంబర్ 30 తెలుగు వెలుగు**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శంకర్పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం అర్బన్ డేలో భాగంగా డిసెంబర్ 1 నుంచి 9 వరకు రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.






# ములుగు జిల్లాలో మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి ములుగు జిల్లా: నవంబరు 30**

ములుగు జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులకు వ్యతి రేకంగా వెలిసిన కరపత్రాలు జిల్లాలో కలకలం రేపుతుంది..ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన అన్నదమ్ములను గొడ్డలితో నరికి చంపిన మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట వాజేడు మండలం చెరుకూరు గ్రామ సమీపం లో రోడ్డుపై వెలిశాయి. ఈ కరపత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి విడిచి వెళ్లినట్లు తెలుస్తుంది మావోయిస్టుల స్వార్థప్రయోజనాల కోసం అమాయక పేద ప్రజలు బలైపోతున్నారని, మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా?అని ప్రశ్నించారు.అమాయక ఆదివాసీ, గిరిజన, పేద ప్రజల ప్రాణాలు తీయడమే నీ ఉద్యమమా? అని ఆది వాసులను అడవికి దూరం చేయాలని చూస్తున్నారని కరపత్రాలలో పేర్కొన్నారు.



# "రైతు-నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హుజురాబాద్ రైతు వేదికలో తిలకించిన

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మహబూబ్ నగర్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతుల పండుగ" కార్యక్రమాన్ని "తెలంగాణ ప్రభుత్వం రైతు-నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హుజురాబాద్ రైతు వేదికలో తీలకించిన హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు...కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ మండల%ం%పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్,లంకదాసరి లావణ్య మేకల తిరుపతి యేముల పుష్పలత సందమల్ల బాబు,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బండారి సదానందం, తునికి రవి, పెరుమాండ్ల భిక్షపతి,దుబాసి బాబు, సమ్మెట సంపత్ యండి చాంద్ పాషా, లొకిని రాజుతో పాటు అగ్రికల్చర్ ఆఫీసర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడూరు స్వామి రెడ్డి, గంటా కిరణ్ రెడ్డి,పుల్ల రాధ, కడారి తిరుమల, సొల్లు సునిత బుర్ర రేణుకా నర్సింగ్ ఏనుగు తిరుపతి రెడ్డి, ఉడుత ప్రణయ్, మేకల రాజ్,కుమార్, చిదురాల సునిత, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్త మృతదేహానికి నివాళులు అర్పించిన యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 30**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం ఉమ్మడి కృష్ణాపూర్ ఖానాపూర్ గ్రామ పంచాయతీకి ఉపసర్పంచ్ గా పనిచేసిన మాజీ ఉపసర్పంచ్ ఉప్పరి బాలకిష్టయ్య సాగర్ హఠాత్తుగా మరణించిన విషయం తెలుసుకుని ఖానాపూర్ గ్రామంలోని వారి పార్ధీదేహానికి నివాళులు అర్పించి వారి భార్య మరియు కుమార్తె కుమారులు మాణిక్ ప్రభు, నింగమయ్య గార్లకు పరామర్శించి మనోధైర్య%శీ% చెప్పిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జడ్పీటీసి నర్సింహా రెడ్డి,మాజీ జిల్లా కో అప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్, అంజయ్య సాగర్, ప్రశాంత్ సాగర్ తదితరులున్నారు



# డిసెంబర్ 7 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు.

## మూడు దశల్లో సీఎం కప్ క్రీడా పోటీలు.

## క్రీడా పోటీలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

డిసెంబర్ 7వ తేదీ నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించి ఉన్నారు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శనివారం కలెక్టరేట్లో సీఎం కప్ క్రీడా పోటీలపై మండల ప్రత్యేకాధికారులు , వివిధ స్పోర్ట్స్ కమిటీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో సీఎం కప్ పోటీలు , డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16వ తేదీ నుండి 21 వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నిష్పక్షిక వాతావరణం లో జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి వివిధ శాఖల అధికారులు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి ,మండల,మునిసిపల్ , జిల్లా లో జరిగే పోటీలకు విస్తృత ప్రచారం చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు .మండలంలోని యువజన సంఘాలు మహిళా సంఘాలు సభ్యులను క్రీడా పోటీల్లో భాగస్వాములను చేయాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు మహిళా ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజా ప్రతినిధులను, క్రీడా పోటీలకు ఆహ్వానించాలని సూచించారు. క్రీడా పోటీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు మండల గ్రామస్థాయిలో కల్పించాలని క్రీడా ప్రాంగణంలో తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు వచ్చేలా క్రీడా పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజ రాణి ,జిల్లా యువజన,మరియు క్రీడా శాఖాధికారి ఏం. ఖాసీం బేగ్ , సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు .






# రైతు పండుగ సంబరాలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 30**

150 స్టాళ్లతో మొదలైన వ్యవసాయ ప్రదర్శన ఆధునికరణ పద్ధతిలో వ్యవసాయం చేయుటకు రైతులకు అవగాహన సదస్సు లో మన ఊరు మన మండలం మనూర్ బోరంచ గ్రామ యువ రైతు నాయకుడు కొంగరి దీపక్ రెడ్డి తయారుచేసిన రాళ్లు రప్పలు ఏరే భూమిని సాగులోకి తేవడానికి భూమ్యా ట్రాక్టర్ ఇన్విజిలేషన్ తోడ్పాటు చేస్తుందని ప్రదర్శనలో చూపించడం జరిగింది. ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం మొత్తం మీద ఈ మిషనరీ ని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఇది తిలకించడానికి నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారి ఆధ్వర్యంలో స్టాల్ ను పరిశీలించడం జరిగింది




# పదవి విరమణ పొందిన ఏఎస్సై కె రఘుపతి రెడ్డి

## -ఘనంగా సన్మానించి,వీడ్కోలు పలికిన

## కరీంనగర్ అడిషనల్ డీసీపీ కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**

కరీంనగర్ కమీషనరేట్ సీసీఎస్ లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన ఏఎస్సై కె రఘుపతి రెడ్డి, 40 సంవత్సరాలు సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి శనివారంనాడు పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై కె రఘుపతి రెడ్డికి పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు..కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






# సమయపాలన పాటించాలి

## -ఎన్.శంకర్,మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట మండలంలోని వెల్టూర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలు తెలుగు మరియు ఉర్దూ మీడియం, ప్రాథమికోన్నత పాఠశాల సూరారం, గవర్నమెంట్ నంబర్-3 పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గారి ఆదేశం మేరకు మండలంలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి కంటే ముందు ఉదయం 8:50 నిమిషాలకు పాఠశాలకు చేరుకొని,విద్యార్థులు సమయానికి ప్రార్థనలో పాల్గొనే విధంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం వండే పాఠశాలలో వంటను వండి వడ్డించేవారు ఉదయం 10 గంటల లోపు పాఠశాలకు చేరుకొవాలని, వంటశాలలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రోజువారిగా శుభ్రమైన కూరగాయలను తెచ్చి వండే విధంగా చూడాలని తెలిపారు,తరగతి వారిగా,సబ్జెక్టు వారీగా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుబ్యా, రాంనర్సింహారెడ్డి, ఇక్బాల్,శివశంకర్,లత సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.





# నూతనంగా నియమితులై ఎస్సై మదుకర్ రెడ్డిని కలిసిన శివంపేట మండల బీజేపీ నాయకులు

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన చల్ల మధుకర్ రెడ్డిని శివంపేట మండల బిజెపి నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, సీనియర్ నాయకులు కొండల్ రావ్ ,బజరంగీ అంజి ,బొంది శ్రీనివాసు,ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మండల ఉపాధ్యక్షులు వినోద్ , బి జె వై ఎం మండల అధ్యక్షులు భాస్కర్ బూత్ అధ్యక్షులు అనిల్ ,శివ తదితరులు పాల్గొన్నారు.




# హనుమాన్ చాలీసా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ పారాయణం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నారాయణఖేడ్ డివిజన్ ఎన్ రెడ్డి నిజాంపేట్ మండలంలోని నాగ్ధర్ గ్రామంలో ప్రతి శనివారం హనుమాన్ పారాయణముఇది 46 వ వారంపిల్లలకు దైవ భక్తి, దేశ భక్తి పెంపొందించే ధ్యేయంతో... సమాజంలో మంచి చెడు తెలుసుకొని అందరూ భక్తి మార్గంలో నడిచే విధంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో పండరి శివకుమార్ ప్రవీణ్ మహేష్ హనుమంతు బలరాములు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది



# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు.

**కొడిమ్యాల:నవంబర్ 30(తెలుగు వెలుగు).**

జిల్లా మాత శిశు సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి కొడిమ్యాల కేంద్రంలో పలు ప్రైవేట్ ఆస్పత్రులను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుపుకోవాలని ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి కొడిమ్యాల గ్రామంలో నిర్వహించుచున్న రెండు ఆసుపత్రులకు జిల్లా మాత శిశు సంక్షేమ అధికారి డాక్టర్ ముసుకు జైపాల్ రెడ్డి షోకాజ్ నోటీసులను ఇచ్చినారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ సమయంలో నమోదైన వైద్యులు లేకుండా వారి స్థానంలో వేరొక వైద్యులు ఆస్పత్రులను నిర్వహించడం తమ దృష్టికి వచ్చిందని దాని ప్రకారం నోటీసులు సర్వ్ చేయడం జరిగిందని చెప్పారు. ఇకపై ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే సంబంధిత ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు.

**కొడిమ్యాల ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ :**

కొడిమ్యాల గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా మాత శిశు సంక్షేమ అధికారి డాక్టర్ మస్కు జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి నెలవారీగా జరిగే కాన్పుల రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో డెలివరీలు కాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సాధారణ కాన్పులను నిర్వహించాలని సూచించారు.ప్రతి నెల కనీసం ఐదు సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని డాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పరమేశ్వరి, సిహెచ్ఓ రాజశేఖర్, మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

- ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య..

గ్రేటర్ వరంగల్ కమిటీలో స్వల్ప మార్పులు

గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా ఉచత శ్రీకాంత్.

గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల ఎన్నికల ఇన్చార్జిగా కోమాండ్ల శ్రీనివాస్

-హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా విసంపల్లి నగేష్,

ప్రధాన కార్యదర్శిగా భీమిలి అరుణ

**తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 30**

ప్రజా సమస్యలపై స్పందించడం అనేది ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని బాధ్యతగల భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ అవినీతి అక్రమాలను ప్రశ్నించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. హనుమకొండ పట్టణంలో జరిగిన గ్రేటర్ వరంగల్ ఎన్ హెచ్ ఆర్ సి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కమిటీల నిర్మాణం చేశామని త్వరలో కార్యచరణ ప్రకటించబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి జిల్లా కమిటీ నిర్మాణంలో మేధావులు విద్యావంతులు ఎందరో మహానుభావులు సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో స్వల్ప మార్పులు చేసి నియామకాలు అందించారు. గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా: ఉచత శ్రీకాంత్ వరంగల్ హనుమకొండ జిల్లాల ఎన్నికల ఇన్చార్జిగా: కోమాండ్ల శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధిగా:కోల మానస,హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులుగా: విసంపెల్లి నగేష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా: భీమిలి అరుణ ,తదితరులకు నియామక పత్రాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోరపూడి భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, బేతు శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు భానోత్ నెహ్రూ నాయక్, గూడూరు నరేందర్, సంయుక్త కార్యదర్శి వేల్పుల మణెమ్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్, జిల్లా ప్రధానకార్యదర్శి సంగెం రమేష్, సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమ్యశ్రీ, అధికార ప్రతినిధి జరుపుల ప్రవీణ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నరిగె ఓదెలు, హన్మకొండ మండల అధ్యక్షులు వంగాల రాజశేఖర్, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రెసిడెన్షియల్ పాఠశాలలో మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలి

-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గారి ఆదేశం మేరకు ఈరోజు సదాశివపేట పట్టణంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు, పాఠశాల ఆవరణ మరియు వంటశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రోజువారిగా మెన్యూ ప్రకారం శుభ్రమైన కూరగాయలను తెచ్చి వండి, వడ్డించాలని తెలిపారు.ప్రిన్సిపల్ మరియు బాలికలతోపాటుగా మధ్యాహ్న భోజనం రుచి చూడడం జరిగిందని,10వ తరగతి బాలికలకు ప్రతి సబ్జెక్టు వారీగా, అన్ని అంశాలను బాగా చదవాలని మంచి మార్కులు సాధించాలని తెలుపడం జరిగిందని,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య ఎంఆర్సి స్టాప్ అక్బర్,రాజేశ్వర్,లక్ష్మణ్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.





## గణిత టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలు

విద్యార్థినీలను అభినందించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం

జిల్లా స్థాయికి ఎంపిక కావడం హర్షనీయం

పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలుగు వెలుగు:**

జిల్లాస్థాయిలో నిర్వహించే గణిత టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన వి.అక్షర, సారా బేగం అనే విద్యార్థినీలను అభినందించిన జెడ్ పి హెచ్ ఎస్ చంగముల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం.శుక్రవారం నాడు పూడూరు మండలంలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో జడ్.పి.హెచ్.ఎస్ చంగోముల్ పాఠశాల విద్యార్థినిలు వి.అక్షర ప్రథమ స్థానం, మరియు సారా బేగం ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విధంగానే జిల్లాస్థాయిలో సైతం విజయాన్ని సాధించాలని చదువుతున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. జిల్లా స్థాయికి ఎంపిక అయ్యేవిధంగా విద్యార్థినిలకు సహకరించిన ఉపాధ్యాయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించే విధంగా ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.గణిత ఉపాధ్యాయులు బి.హరికృష్ణ అక్షర మరియు సారాబేగంను జిల్లాస్థాయిలో ఎంపికయ్య విధంగా సహాయ సహకారాన్ని అందిస్తానని ఆయన అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల బృందం అభినందించారు.





## ఒడిస్సా లో అబ్బురుపరిచిన తెలంగాణ ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**

భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సంగీత నాటక అకాడమీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నృత్య సంఘం -2024 జాతీయ గిరిజన జానపద సంప్రదాయ నృత మహోత్సవం కార్యక్రమం ఒడిస్సా రాష్ట్రంలోని భవానిపాట్నా అంబేడ్కర్ స్టేడియం లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమ%శీ%లో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం తాడిజెర్రి గ్రామానికి చెందిన మల్లిఖార్జున ఒగ్గుకళా సేవా సమితి -తాడిజెర్రి ఈర్ల మహిపాల్ ఆధ్వర్యంలో ఒగ్గుడోలు మరియు బోనాలకోలాటం కళాకారులు పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం నవంబర్ 29,30 మరియు డిసెంబర్ 1 వరకు 3 రోజులు ప్రదర్శన ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమ%శీ% లో తెలంగాణ రాష్ట్రం తరుపున మనింటి మట్టి కళారూపాలైన ఒగ్గుడోలు నాధాలు,మరియు బోనాలకోలాటం తో ప్రేక్షకులను అలరించాయి.ఇంత గొప్ప గొప్ప అవకాశం కల్పించిన కళా బంధు,కళాకారుల పెద్దన్న,తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ కి మా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మహిపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో గుంట మహేందర్, ఈర గణేష్,గడ్డం రాము,గుంట గంగ శంకర్, మ్యాకల ప్రశాంత్,శ్రీకాంత్,పోలె అనిల్,మధు,కొమురయ్య,సుమంత్,శ్రీకర్,శ్రీరాం లాస్య,సంబు అనిత,ఈర్ల కనుకమ్మ,ఎగుర్ల మల్లీశ్వరి, ముత్త పద్మ,పుల్ల లక్ష్మీ, బుచ్చమ్మ,స్వప్న ,రజిని,అంజమ్మ,తదితర కళాకారులు పాల్గొన్నారు.







## ప్రగతి స్కూల్ లో వింటర్ కార్నివాల్

**రాయికల్ తెలుగు వెలుగు. ప్రతినిధి. నవంబర్ 30.**

రాయికల్:పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల లో వింటర్ కార్నివాల్ పేరిట నర్సరీ నుండి రెండవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...విద్యార్థులకు శీతాకాలం గురించి వివరించారు.ఈ శీతాకాలంలో పగటి సమయం తక్కువగా ఉండి మరియు రాత్రి సమయం ఎక్కువగా ఉంటుందని చెప్పారు.ఈ సీజన్ చాలా ఆరోగ్యకరమైన పండ్లు మరియు కూరగాయలను తెస్తుందనీ, ప్రజలు తాజా ద్రాక్ష,యాపిల్స్, క్యారెట్లు, కాలీఫ్లవర్, జామ మరియు మరిన్ని తినడానికి అవకాశం పొందుతారనీ. ఇంకా,ఈ సీజన్‌లో చాలా అందమైన పువ్వులు వికసిస్తాయని అన్నారు.అదే విధంగా శీతాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ధరించాల్సిన దుస్తువుల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలే శేఖర్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ బాధ్యతల నుండి ఉపాధ్యాయులను పూర్తిగా తప్పించాలి

తమిళనాడు తరహా మేలు

స్టేట్ టీచర్స్ యూనియన్

**రాయికల్ తెలుగు వెలుగు ప్రతినిధి .నవంబర్ 30.**

ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేస్తూ మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ బాధ్యతల నుండి పూర్తిగా తప్పించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.శనివారం రాయికల్ మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ మాట్లాడుతూ తమిళనాడు తరహాలో ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా నిర్వహించే సెంట్రలైజ్డ్ కిచెన్ మాదిరిగా రాష్ట్రంలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాలని వారు సూచించారు.ఏ ప్రమేయం లేని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం ద్వారా నాణ్యమైన భోజనం అందదని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నాణ్యతను కోరడం లో అర్థం లేదన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మెనూ కు బహిరంగ మార్కెట్ ధరలకు పొంతన లేకపోవడంతో నాణ్యత లోపిస్తున్నదని అన్నారు.ఉపాధ్యాయుల కమిటీలు కాకుండా , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు అలాగే తల్లితండ్రుల కమిటీ ల ద్వారా పర్యవేక్షణ గావిస్తే మధ్యాహ్న భోజన నాణ్యత మెరుగుపడే అవకాశం ఉందన్నారు.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ ,రాయికల్ మండల శాఖ అధ్యక్షులు విద్యామణి కృష్ణ , ఆడెపు రాజ శేఖర్ తదితరులు ఉన్నారు.






## తండ్రి కష్టానికి తనయుడి ప్రతిఫలం

కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించిన సంజయ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 30**

ప్రతి తండ్రి తన కొడుకు ప్రయోజకుడు కావాలని కలలు కంటూ ఎంత కష్టాన్నైనా ఇష్టంగా మార్చుకొని తన కొడుకును ఉన్నత స్థాయిలో చూడాలనుకుంటారు.తనలాంటి కష్టం తన కొడుకు పడకూడదని ఓ తండ్రి కష్టపడి కుమారుడిని చదివిస్తే తండ్రి కొడుకు పై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ కష్టపడి చదివి ప్రభుత్వ కొలువు తెచ్చుకున్నాడు. వివరాలుకెళ్తే హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సుంకరి ఓదేలు (పాలు) మణెమ్మ లకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. కష్టపడి ఇద్దరు కుమార్తెల వివాహము చేశారు. కొడుకు సంజయ్ ని గొప్పగా చూడాలనుకున్నాడు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సంజయ్ కూడా చిన్నప్పటి నుంచి కష్టపడి చదువుతూ ప్రభుత్వ కొలువు కోసం ఎదురు చూశాడు. కానిస్టేబుల్ నోటిఫికేషన్ రావడంతో 2024 బ్యాచ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ గా సెలక్షన్ అయ్యాడు. 9 నెలల ట్రైనింగ్ నిమిత్తం తెలంగాణ పోలీస్ ట్రైనింగ్ అకాడమీ అమీన్పూర్ హైదరాబాద్ పూర్తిచేసుకుని. ట్రైనింగ్లో బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు విన్నర్ గా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డు కూడా తీసుకున్నాడు. తమ కష్టానికి ప్రతిఫలాన్ని అందించిన కొడుకుని చూసి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ తన ఎదుగుదల కోసం వారి జీవితాలను త్యాగం చేసిన తల్లిదండ్రులను గొప్పగా చూసుకుంటానని, రానున్న రోజుల్లో మరింత కష్టపడి ఇంతకంటే గొప్పగా ఎదిగి తల్లిదండ్రులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటానని చెప్పాడు.కానిస్టేబుల్ రావడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులంతా సంజయ్ ని అభినందించారు.



## రైతు పండుగ ఉత్సవాల కార్యక్రమానికి వెళ్లిన

ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మరియు భారీగా తరలి వెళ్లిన

రైతులు నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 30**

ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో టలఅమిస్తాపూర్ వద్దఊనిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభను విజయవంతం చేయడానికి నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి ప్రజలు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహబూబ్ నగర్ రైతు పండుగ ఉత్సవాలకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు





# శివంపేట నూతన ఎస్సై మధుకర్ రెడ్డి కి ఘనంగా సన్మానించిన

## శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్

## పి ఎం జి యువసేన సభ్యులు

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన చల్ల మధుకర్ రెడ్డిని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మధుకర్ రెడ్డిని ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మానకార్యక్రమంలో తాజా మాజీ శివంపేట గ్రామ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, బాసంపల్లి రామా గౌడ్, దొడ్ల అశోక్, బాసంపల్లి సుదర్శన్ గౌడ్, పంబల సంతోష్, మీయ్యడి సింహం, బాసంపల్లి పోచ గౌడ్, పత్రల త్రినేష్ గౌడ్, ఖదీర్, స్వామి, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.



# చిన్న పెద్ద పేపర్ అనే తారతాన్యం ఏంటి..!?

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఎండి యూసుఫ్ స్పెషల్ కథనం.

**తెలుగు వెలుగు నవంబర్ 30**



అధికారులను మిస్ గేడ్ చేస్తున్న జర్నలిస్టులు మావి పెద్ద పత్రికలంటూ బడాయిలు చెప్పుకుంటూ పెద్ద పెద్ద కుంభకోణాలు.నీతిని వీడకుండా.. నిజాన్ని కప్పిపుచ్చకుండా సత్యం చెప్పేవారంతా నిఖార్సయిన జర్నలిస్ట్ ప్రజలసమస్యపై వార్తలు రాసేవారంతా జర్నలిస్టులు రంగులు హంగులు ఆర్భాటాలు అక్కరలేదు వాస్తవాన్ని చిత్తు కాగితం మీదరాసినా పాఠకుల ఆదరణ ఉంటుంది. ఈవిషయం అనేక సందర్భాల్లో నిరూపితమైంది. అంటే జర్నలిజాన్ని కి రంగులు హంగులు, వివక్షతలు ఉండవు. ప్రజలకోసం పనిచేసే వారంతా పాత్రికేయులైనప్పుడు చిన్నా, పెద్ద అనే తారతమ్యం అంటూ ఉండదు. ఇదంతా ఎందుకు చెప్పాల్సివస్తోందంటే ఇటీవల అవగాహన లేనివారు కొందరు. జర్నలిస్టులు మీదచర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు తెగ ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ సందర్భంలో జర్నలిలంటే ఎవరు జర్నలిస్టులంటే ఎవరు? అనేప్రశ్నకు సమాధానం తెలుసుకోవాల్సింది కార్పోరేట్ మీడియా, ప్రజా మీడియా డిజిటల్ మీడియా ఏదైనా కావొచ్చు సమాజం కోసం పనిచేసే వారంతా విజమైన విలేకర్లే సంస్థలు ఇచ్చే ఐడి కార్డులు కల్గినవారంతా ఏ వార్తకైరా కవర్ చేయవచు నుమతి ఉన్న ఏ సమావేశాలకైనా హాజర్ కావచ్చు. సంస్థ విలేకరి అంటూ సమాజంలో చట్ట వ్యతిరేకకార్యకలాపాలకు పాల్పడుతున్నవారిని చర్యలు తీసుకోవాలి ఇక్కడ అతి ముఖ్య మైనవిషయాన్ని ఏంటంటే . దేశంలో ఎంత పెద్ద మీడియా సంస్థ ఐడికార్లు కల్గి ఉండి సంస్థలోఅతిపెద్ద హొదాలో పనిచేసేవారు అయినా చట్టవ్యతిరేక కార్యకలా పాలకుపాల్పడితే చిన్న, పెద్ద మీడియాలని తేడా ఉండదు.ప్రతివ్యవస్థలో లోపాలున్నట్లు చిన్న, పెద్ద మీడియాల్లో కూడా లోటుపాట్లుంటాయి చిన్న మీడియాల్లో పనిచేసే వారంతా చెడ్డవారు కాదు. అలానే పెద్ద మీడియాల్లో పనిచేసేవారంతా మంచివారు అంటానికి వీల్లేదు చెడులనేటివి అన్ని సంస్థల్లో ఉంటాయి. అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు బ్లాక్ మెయిలింగుకు పాల్పడితే చట్ట ప్రకారం ఆది నేరమే అక్రిడేషన్ ఉన్నంతమాత్రనా తప్పు, ఒప్పు అయిపోదు. నేరం ఎవరు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి.

# ఎన్నికల సమయంలో సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో లో ఒకరోజు నిరసన దీక్ష

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండల వనరుల కేంద్రం వద్ద మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమం లో వారు వారి ఉద్యాగాలను క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష లో పనిచేయుచున్న సి ఆర్ పి లుఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు లు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లు ఇంకా కేజీబీవీ లలో పని చేయుచున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ని క్రమబద్ధీకరించాలని సీఎం కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి మండల టి పి టి ఎఫ్ మండల భాద్యులు నారాయణ్ గౌడ్, సంతోష్ కుమార్ జిల్లా కార్యదర్శి ఇందుమతి విచ్చేసి మద్దతు ప్రకటించారు.వారు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు తక్షణం ఎం టి ఎస్ వర్తింప చేయాలని సమాన పనికి సమాన వేతనం లభించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు రవీందర్, హిరసింగ్, ఆంజనేయులు, గణేష్,మరియు మిగతా సీఆర్పీలు, కస్తూర్బా గాంధీ హాస్టల్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలుగు వెలుగు :**

భారతదేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా అత్యధిక మొత్తంలో రైతు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా విశేష ఆదరణ పొందుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు.మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండుగ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్న తరుణంలో వికారాబాద్ మున్సిపాలిటీ నుంచి మహిళ రైతులతో తరలి వెళుతున్న బస్సును చైర్ పర్సన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం

## - ఫుడ్ పాయిజన్ ఘటనలపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన

- తక్షణమే ఈ ఘటనలపై విచారణ జరిపించాలి.
- బిఆర్ ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై మంత్రుల వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి...
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి**
**కరీంనగర్ నవంబర్ 30**



ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని, సక్రమంగా నిర్వహించే సత్తా లేక టిఆర్ఎస్ నేత గురుకులాల నిర్వహణ మొదటి ప్రధాత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై రాష్ట్ర మంత్రులు అసత్యపు ఆరోపణలు చేయడం బాధాకరమని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో రాష్ట్రంలో గత నెలరోజులుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వంలో చలనంలేదని మండిపడ్డారు. వరుస ఘటనలతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతుంటే తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరు తినట్లుగా వ్యవహరించడం ప్రతిపక్షాల నేతలపై లేనిపోని ఆరోపణలు చేయడం వారి కుటిల బుద్ధికి నిదర్శనం అన్నారు. ఫుడ్ పాయిజన్ కేసులు నిత్యం జరుగుతుండడంతో గురుకులాల విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని అన్నారు. ఇంత జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం విడ్డురంగా ఉందన్నారు. తక్షణమే విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రత్యేక విచారణకు కమిటీ వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని బండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు గురుకుల పాఠశాలల్లో పర్యటించి విద్యార్థులకు భరోస కల్పించాల్సిన అవసరం ఉందని బండ శ్రీనివాస్ స్పష్టం చేశారు.తెలంగాణలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా విద్యాశాఖమంత్రి లేకపోవడం కాంగ్రెస్ పాలన అసమర్థతకు అద్దంపడుతుందని నిప్పులు చెరిగారు. విద్యార్థుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా అని శ్రీనివాస్ నిలదీశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని విద్యాశాఖమంత్రిని నియమిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు. గురుకుల పాఠశాలలో కార్పొరేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసము ప్రసాదించేందుకు కృషిచేసిన నాటి గురుకులాల కార్యదర్శి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి విఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై మహిళా మంత్రులు లేనిపోని ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. ఇకనైనా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై తప్పుడు ఆరోపణ చేయడం మానుకొని విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడం పై దృష్టి పెట్టాలని బండ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఒంటరి మహిళపై మారణాయుధాలతో దాడి చేసిన కేసులో

# 14 మందికి జైలు శిక్ష మరియు జరిమానా

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 30**



జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవదు, అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటలా పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యంపేట్ గ్రామానికి చెందిన ఒక మహిళపై మారణాయుధాలతో దాడి చేసిన కేసులో 14 మందికి మూడు సంవత్సరాల చొప్పున జైలు శిక్ష, 7000 రూపాయల చొప్పున జరిమానా, విధిస్తూ ఆసిఫాబాద్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. యువరాజ్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం ముత్యంపేట్ గ్రామానికి చెందిన గాది రెడ్డి నాగమణి మహిళపై మారణాయుధాలతో దాడి చేసిన కేసు వివరాలు, ఫిర్యాదుదారు గాదిరెడ్డి నాగమణి %ఔ/శీ% నాగులు. ఇంటి ఆవరణలో గల ఖాళీ స్థలం గురించి గత 20 సంవత్సరాలుగా కస్తూరి సత్యనారాయణ తో గొడవలు జరుగుతున్నవి. ఇట్టి విషయంలో గతంలో కేసు కూడా అయినది. ఇట్టి ఖాళీ స్థలంలో గాది రెడ్డి నాగమణి కొత్త ఇంటి నిర్మాణం చేపట్టినారు. తేది:05.02.2021 న సమయం 15:30 లో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఎ1)కస్తూరి సత్యనారాయణ , ఎ2) కస్తూరి కృష్ణ చైతన్య, ఎ3)కస్తూరి వంశీకృష్ణ,ఎ4)పూల మధుకర్,ఎ5) సాయి తేజ,ఎ6) కస్తూరి దుర్గయ్య,ఎ7) కస్తూరి సంతోష్ ,ఎ8) ధోని శ్రీధర్,ఎ9) గోలేటి విశ్వనాథ్,ఎ11) లక్ష్మీ కళావతి,ఎ12) పద్మ,ఎ13) అంకుబాయి,ఎ14) నాగరాజు,పై వారందరూ కలిసి సమావేశం నిర్వహించుకొని ఎ10) రావి శ్రీనివాస్ ప్రోత్బలంతో ఎవరు లేని సమయంలో మారనాయుధాలతో ఆమెపై దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఆంజనేయులు (కౌటాల ఎస్సై), కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులనురిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.ఆసిఫాబాద్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ , కాగజ్ నగర్ సబ్ డివిజన్ సబ్ కోర్ట్ ఇన్చార్జ్ సిండే బాలాజీ ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టులో 14 మంది నిందితులను ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవీఎస్ ప్రసాద్ వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి కె.యువరాజ్ నేరం రుజువు కావడంతో నిందితులకు ప్రతి ఒక్కరికి మూడు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 7,000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ తెలిపారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పి పి జీవీస్ ప్రసాద్, కాగజ్నగర్ డి.ఎస్.పి రామానుజన్ , కౌటాల సీఐ ఎం రమేష్, కౌటాల ఎస్ఐ మధుకర్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ , కాగజ్ నగర్ సబ్ డివిజన్ సబ్ కోర్ట్ ఇన్చార్జ్ షిండే బాలాజీ ఏఎస్ఐ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

## పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్.

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, వసతి గృహాన్ని పేట ఎస్ ఐ శంకర్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కూరగాయలను సరుకుల నాణ్యతను విద్యార్థుల కోసం వండిన మధ్యన భోజనాన్ని పరిశీలించి కస్తూర్బా గాంధీ హాస్టల్ వార్డెన్ కు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో కూరగాయలు, గుడ్లను వంటశాలను ఆహార పదార్థాలను, పరిశీలించడం జరిగిందన్నారు. ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ పాత్రలో భద్రపరచాలని వాటిపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని కస్తూర్బా గాంధీ వార్డెన్ కు విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని కాలం చెల్లిన పదార్థాలు వినియోగించవద్దని సూచించారు. పాడైపోయిన కూరగాయలతో పాటు కాలం చెల్లిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించకూడదని, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ఎస్ ఐ శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీత సిబ్బంది పాల్గొన్నారు.





# పోలీస్ స్టేషన్ వచ్చిన ప్రతి ఒక్కరికి సమాన గౌరవం అందించాలి

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలుగు వెలుగు :**

ఇటీవల పాసింగ్ ఔట్ పరేడ్ పూర్తి చేసుకొని జిల్లాలో రిపోర్ట్ చేసి, విధులలో చేరే సందర్భంగా ఈ రోజు జిల్లా ఎస్పీ నూతన పోలీస్ కాన్స్టేబుల్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ట్రైనింగ్ లో నేర్చుకున్న విధంగా ప్రతి ఒక్కరు విధులను అంకితభావంతో, క్రమశిక్షణనాతో, సమయపాలన పాటిస్తూ చేయాలని, ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయనుకోవాలని, పోలీస్ స్టేషన్ కు ఎవరు వచ్చిన ఎలాంటి ఎలాంటి బేధభిప్రాయాలు లేకుండా చూడలని, ఎల్లప్పుడు ప్రజలతో స్నేహ భవంగా ఉండాలని, మంచి అలవాట్లను నేర్చుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, శారీరక దృఢత్వం పైన ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని, జిల్లా కుతెలంగాణ రాష్ట్ర పోలీస్ కు మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలనీ సూచించారు.జిల్లాలో సివిల్ 28 (ఉమెన్స్ 11) మంది, ఏ ఆర్ 66 (ఉమెన్స్ 16), కమ్యూనికేషన్ 3, మొత్తం 97 మంది రిపోర్ట్ చేసి, నేటి నుండి విధులలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ జోతిర్మనీ, ఏ ఆర్ డీస్పీ వీరేష్, సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.





# డిసెంబర్ 3 న తెలంగాణ యూత్ డే గోడ పత్రికను ఆవిష్కరించిన

## కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి, విద్యార్థి జన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్ర వీరన్న ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ యూత్ డే సదస్సు కు సంబంధించిన గోడ పత్రికను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసిందనీ గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తున్నాం అని తెలియజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశామనీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదన్నారు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించిందని చెప్పారు. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను తయారు చేసిందని కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుందన్నారు. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ



చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకు దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞత తెలుపుతున్నా మనీ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉంద నీ, తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం రావా లన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను నిర్మించు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రాజు ముదిరాజ్, తోపాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారుల సమన్వయతో పనిచేసిన

## ఉప కమిషనర్ కృష్ణయ్య... ఎమ్మెల్యే కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన కృష్ణయ్య శనివారం పదవి విరమణ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి సర్కిల్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడే తీర్చే విధంగా పనిచేశారని గుర్తు చేశారు. పదవి విరమణ పొందిన కృష్ణయ్య ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు:

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి సురక్ష గ్రీన్ మీడోస్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు గండిమైసమ్మలోని పురపాలక కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన కార్యవర్గ సభ్యులని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తా అని తెలిపారు. కాలనీలో ఏ సమస్యలున్నా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, కాలనీ నూతన ప్రెసిడెంట్ వేణు గౌడ్, వైస్ ప్రెసిడెంట్లు సుధాకర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, జాయింట్ సెక్రెటరీ మైసయ్య గౌడ్, ట్రెజరర్ సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అమర్నాథ్, అడిషనల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ నాయుడు, అడ్వైజర్ మల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని, ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బి.వెంకటమ్మ, ఎన్.రాధికలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 51,000/-,40,000/- చెక్కులను ఇద్దరికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి భాదిత మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, దుగ్యాల సాయిప్రసాద్, రామచంద్ర రెడ్డి, ప్రవీణ్, రంగారావు, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బండి సాయి, నారాయణ తదితరులు పాల్గొన్నారు..



# గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని బిఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తూ ముసలి కన్నీరు కారుస్తున్నారు...

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలి...

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బిఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం ధ్వజమెత్తారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మక్కై ఫుడ్ పాయిజన్ కుట్రలు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసిఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతోమంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు కానీ, ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ముసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బిఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి చర్యలు తీసుకుంటామని సత్యం శ్రీరంగం హెచ్చరించారు.

# ఘనంగా కూకట్పల్లి ఉప కమిషనర్ హరికృష్ణ వీడ్కోలు సమావేశం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ హరికృష్ణయ్య రిటైర్మెంట్ సందర్భంగా సర్కిల్ ఆఫీసులో పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రచార్య ఇతర నాయకులు శాలువాతో సత్కరించి వీడ్కోలు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణయ్య కూకట్పల్లి సర్కిల్ వచ్చినప్పటి నుంచి ప్రజలకు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో పాలు పంచుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ రిటైర్మెంట్ అయినందుకు బాధగా ఉందని తెలుపుతూ మరి రాబోయే రోజులు పూర్తిగా కుటుంబ సభ్యులకి సమయం ఇచ్చి సంతోషంగా ఉండాలని కోరారు.





# నేడు వివేకానంద నగర్ అయ్యప్ప దేవాలయంలో 18 కలశాల మహా పడిపూజ...

## కొలను శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పడిపూజకు సన్నాహాలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**



కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18 కళాశాల మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు దర్శన్ రావు తెలియజేశారు. నిజాంపేట మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి 18 ఓసారి మాలధారణ చేసుకున్న సందర్భంగా పద్దెనిమిది కలశాల మహా పడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. అయ్యప్ప దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు నేతృత్వంలో అఖిలభారత అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు అరుణ్ గురు స్వామి కరకములచే పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు హాజరు కావాలని దర్శన్ రావు పిలుపునిచ్చారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయి:

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె.గార్డెన్స్ నందు ఆల్ ఇండియా పయం – ఈ–ఇన్సానియత్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి జాబ్ మేళాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పయం – ఈ – ఇన్సానియత్ ఫోరం సభ్యులకు అభినందనలు. అనంతరం జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందిన అర్హులైన యువతి, యువకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు అమీర్ ఖాన్, ఫెరోజ్, మోయిజ్ భాయ్, మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆజం, అర్షద్, సాజిద్, ఇస్మాయిల్, కార్యక్రమ నిర్వాహకులు మౌలానా అస్లం, మౌలానా హనీఫ్, బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రావు, షౌకత్, ఇర్ఫాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..




# సురక్ష గ్రీన్ మెడోస్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తా:

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లి సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో నెలకొని ఉన్న మౌళిక వసతులైన రోడ్ల నిర్మాణం, మంజీరా నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పరచామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త కాలనీలు వెలుస్తున్నాయని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని బృహత్ ప్రణాళికతో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు అధ్యక్షులు పి.వెంకటేశ్వర గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీరాములు, ఉపాధ్యక్షులు వి.సుధాకర్ రెడ్డి, పి.సుధాకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి మైసయ్య గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సాంబశివరావు, అమర్నాథ్, భాస్కర్ రెడ్డి, వి.ఆర్.నాయుడు, మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ:

## జగద్గిరిగుట్ట సిఐ.కే.నరసింహ..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ లో గల శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం, శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని జగద్గిరిగుట్ట సిఐ కేతూరి నరసింహ అన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం సదరు దేవాలయంలో ఎస్సై.శంకర్ కాలనీ వాసులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాలనీలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన సమాచారం అందించాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు కాలనీవాసులు సహకరించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



# ఆదిలక్ష్మి అలంకారంలో అమ్మవారు

**అమరావతి, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

తిరుచానూరు కార్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూడో రోజు ఉదయం పద్మావతి అమ్మవారి ముత్యపుపందిరి వాహనంపై ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలు అలిమేలుమంగకు అత్యంత ప్రీతిపాత్రమైనవని వేద పండితులు తెలిపారు. తెల్లని చల్లని ముత్యపు పందిరిపై ఊరేగుతున్న అలమేలుమంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి, కైవల్యం చేకూరుతుందని విశ్వాసమని పేర్కొన్నారు. మధ్యాహ్నంశ్రీకృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుందని వెల్లడించారు. రాత్రి పద్మావతి అమ్మవారు సింహ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారని వివరించారు. వాహనసేవల్లో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, భక్తులు పాల్గొన్నారు.



# వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ

**ఢాకా, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీనికి తోడు ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ఢిల్లీ వాసులు గజగజ వణికిపోతున్నారు. వరుసగా మూడోరోజు ఢిల్లీలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ 9.8 డిగ్రీల సెల్సియస్‌తో ఈ సీజన్‌లో రెండో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఢిల్లీలో గాలినాణ్యత చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. అలిపూర్‌లో 351, బురారీ క్రాసింగ్ వద్ద 351, డీటీయూ వద్ద 377, ఐటీవో ప్రాంతంలో 328గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. వాయు కాలుష్యంతోపాటు ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. కన్నాట్ ప్రాంతం, ఇండియా గేట్, ఆనంద్ విహార్ ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




# తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

## ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు

## వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

**హైదరాబాద్, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు

## పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే

## 5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం

## 3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం

## ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా

## రాయలసీమను రతనాల సీమగా మార్చుతా

## రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'

## హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టాం

## రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు కేటాయించాం

## గంజాయి, డ్రగ్స్?పై కఠిన చర్యలు ఉంటాయి

## ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం

## ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు

## నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి

**నేమకల్లు,నవంబర్ 30 తెలుగు వెలుగు:**

అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన



డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లలకున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రానికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మత్తుపదార్థాల నిర్మూలనకు ఈగల్ పేరుతో డేగకన్ను ఉంచామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తామని సీఎం అన్నారు. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారని అలాంటి అక్రమ వ్యాపారులపై కఠినచర్యలు ఉంటాయని అన్నారు.ప్రతి గ్రామంలో సోలార్ ప్యానళ్లు పెరగాలని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించాలని చెత్తాచెదారంతో కనిపించకూడదని అన్నారు. రాయదుర్గంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, కణేకల్, బొమ్మనహాళ్‌లో ఇసుక మేటలు పెరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎక్కువమందికి ఉపాధి ఇచ్చే పరిశ్రమలకు ఎక్కువ రాయితీ ఇస్తామని తెలిపారు. ఐదు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అవి వస్తే వస్తే 4 లక్షల మందికి ఉపాధి వస్తుందిని సీఎం చంద్రబాబు వివరించారు.ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇంటికివచ్చి ఇచ్చారా లంచం అడిగారా అని ప్రజలను అడుగుతామని అన్నారు. అభిప్రాయాలు చెప్పేటప్పుడు ప్రజలు వాస్తవాలే చెప్పాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిత్యం పనిచేస్తామని తెలిపారు. బిందు, తుంపర సేద్యానికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తామని సీఎం తెలిపారు.

# ఏపీలో 88 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

## రెండు నెలలది కలిపి పంపిణీ చేస్తున్న అధికారులు

## సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ వెల్లడి

**అమరావతి,నవంబర్ 30 తెలుగు వెలుగు:**

ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 88 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి అయ్యిందని సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ చెప్పారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 93 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత నెల పింఛను తీసుకోలేకపోయిన వారికి ఇవాళ రెండు నెలలది కలిపి చెల్లిస్తున్నామని అన్నారు. ఇలా గత నెల పించను తీసుకోలేకపోయిన వారు రాష్ట్రవ్యాప్తంగా 21,400 మంది ఉన్నారని తెలిపారు. భర్తను కోల్పోయిన వితంతువులకు వెంటనే పింఛను మంజూరు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.భర్త చనిపోయిన వారికి మరుసటి నెల నుంచే వితంతు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ఇతర జిల్లాల్లో పింఛన్ పంపిణీ నెట్?వర్క్? కారణంగా నిదానంగా జరుగుతోందని అన్నారు. డిసెంబర్? 1 ఆదివారం అయినందున శనివారం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సెర్ప్ సీఈవో వీర పాండియన్ వెల్లడించారు. అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం




పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 30 తెలుగు వెలుగు:**

నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను ప్రభావంతో తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో రాజధాని చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి. బలమైన ఈదురుగాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం సాయంత్రం 7 గంటల వరకూ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఇండిగో సహా పలు విమాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఎయిర్‌పోర్ట్ మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# టీటీడీ కీలక నిర్ణయం

## స్థానికులకు ఆ రోజు దర్శనం

**అమరావతి, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి స్థానికులకు గుడ్‌న్యూస్ తెలిపింది. టీటీడీ బోర్డు ఈనెల 18న తీసుకున్న నిర్ణయం మేరకు ఇకపై ప్రతినెల మొదటి మంగళవారం డిసెంబర్ 3న స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఇందుల్లో భాగంగా డిసెంబర్ 1న తిరుపతి మహతి ఆడిటోరియంలో , తిరుమలలోని బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి , రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని అధికారులు వెల్లడించారు.

**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు 10 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,147 మంది భక్తులు దర్శించుకోగా 23,096 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.77 కోట్లు వచ్చిందన్నారు.



# విభజన చట్టం హామీల అమలులో కేంద్రం విఫలం

**కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం : ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్**

**వరంగల్, నవంబర్ 30**

**తెలుగు వెలుగు:**

విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజేపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కాంగ్రెస్ పాత్ర ఏమీలేదు. నగరంలోని బోడగుట్టలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. దీనికి అయ్యే రూ.10 కోట్ల ఖర్చులో రాష్ట్రం నుంచి రూ.5 కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం తెలిపింది. కాజీపేటలో రూ.50 కోట్లతో



రైల్వే ఓబర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాం. ఈ ప్రాంతం అభివృద్ధికి భారీగా నిధులు ఖర్చు చేశాం. స్థానికులకు 60 శాతం ఉద్యోగాల కోసం పోరాడుతాం. చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలి. దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.

# టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

**హైదరాబాద్,నవంబర్ 30 తెలుగు వెలుగు:**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

# పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

**ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్**

**ఆసిఫాబాద్, నవంబర్ 30**

**తెలుగు వెలుగు:**

ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్, నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్, చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శుక్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి




నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

# ఇద్దరు గగనయాన యాత్రికులకు ప్రాథమిక శిక్షణ

**బెంగుళూరు, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

అమెరికా అంతరిక్ష శిక్షణా కేంద్రం నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆధ్వరంలో.. ఇద్దరు భారతీయ వ్యోమగాములు అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. అయితే ఆ ఇద్దరికి చెందిన ప్రాథమిక శిక్షణ పూర్తి అయినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రైమ్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, బ్యాకప్ గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్ .. అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. ఏక్సియమ్ మిషన్ 4 కోసం ఈ ఏడాది ఆగస్టు నుంచి వాళ్లు శిక్షణలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఇద్దరు గగనయాత్రికుల ప్రాథమిక శిక్షణ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో పేర్కొన్నది. ఆ శిక్షణ సమయంలో.. మిషన్ సంబంధిత గ్రౌండ్ ఫెసిలిటీ టూర్స్, మిషన్ లాంచ్ ఫేస్, స్పేస్‌ఎక్స్ సూట్ ఫిక్స్ చెక్స్, ఫుడ్ ఆప్షన్స్ గురించి శిక్షణ తీసుకున్నారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ గురించి కూడా భారతీయ వ్యోమగాములు శిక్షణ పొందారు. అంతరిక్షంలో ఏర్పడే అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై తొలి దశ శిక్షణలో తెలిపారు.




# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళు, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం




ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

## తమిళనాడులో భారీ వర్షాల కారణంగా

# రహదారుల మూసివేత

**విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**చెన్నై, బెంగుళూరు, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ఫెంగల్ తుఫాను ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరి వ్యాప్తంగా ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు రాజధాని చెన్నైతోపాటు సమీపంలోని చెంగల్‌పేట్, కాంచీపురం, తిరువళ్లూరు, మైలాడుతురై, నాగపట్నం, తిరువావూర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరింది. జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షం, బలమైన గాలులకు విమాన కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. చెన్నైకి రాకపోకలు సాగించే విమానాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఇండిగో తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. వాతావరణం అనుకూలించిన తర్వాత విమాన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపింది. తుఫాను నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలు, కళాశాలలను మూసివేయాలని ఆదేశించింది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు జిల్లాల్లో అన్ని పాఠశాలలు, కళాశాలలను నేడు మూసివేయాలని ఆదేశించింది. స్పెషల్ క్లాసెస్ వంటివి తీసుకోవద్దని, పరీక్షలు కూడా రద్దు చేయాలని స్పష్టం చేసింది. భారీ వర్షం హెచ్చరికలతో ఇతర జిల్లాల్లోని కలెక్టర్లు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. ఇక భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజా రవాణా సేవలను సైతం ప్రభుత్వం నిలిపివేసింది. ఈస్ట్ కోస్ట్ రోడ్, పాత మహాబలిపురం రోడ్ సహా కీలక రహదారులపై ప్రజా రవాణా సేవలను నిషేధించింది. తీర ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఈ మార్గాలపై తుఫాను వల్ల కలిగే నష్టాలను నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మరోవైపు చెన్నైలో భారీ వర్షం నేపథ్యంలో అండర్‌పాస్‌లను అధికారులు మూసివేశారు. ఇదిలా ఉండగా.. తుఫాను నేపథ్యంలో ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేయడానికి అనుమతించాలని కంపెనీలను ప్రభుత్వం కోరారు.



# తెలంగాణ ఉద్యమంలో పనిచేయలేదనీ ఉద్యమకారుల గురించి తనకేమి తెలియదు...

తెలంగాణ ఉద్యమకారుల గురించి పచ్చి నిజం ఒప్పుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు...

ఎ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమంలో తాను పనిచేయలేదనీ ఉద్యమకారుల గురించి తనకేమి తెలియదనీ,కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల గురించి పచ్చి నిజాన్ని ఒప్పుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. దాదాపు పది సంవత్సరాల తరువాత కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొట్టమొదటి సారిగా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పని చేయలేదని నువ్వే వాస్తవం ఒప్పుకున్నావు అదీ దుండిగల్ లో జరిగిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దీక్షా దివాస్ కార్యక్రమంలో నిండు సభలో ఉద్యమకారుల గురించి ఏమీ తెలియదన్నావు కదా మరి తెలంగాణ గురించి మాట్లాడే కనీస అర్హత నీకుందా అని ప్రశ్నించారు. ఉద్యమం గురించి తెలియదు,ఉద్యమకారుల గురించి తెలియదు మరి ఏమి తెలుసని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నావని యుగంధర్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అరాచకాలు ఇకచాలనీ ఇక అవసరం లేదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదారాబాద్ నగరంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎపుడు కాంగ్రెస్ పార్టీలో చెరుదామా అని ఉవ్విళ్ళు ఊరుతున్నారని గుర్తుచేశారు. ఇండ్లు కూల గొట్టే పరిస్థితి ఎందుకొచ్చిందంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెరువులు, నాళాలు కబ్జాలు చేస్తుంటే ప్రభుత్వం దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను కులగోడుతుందని యువన్ రెడ్డి చెప్పారు.

# రైతు,సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఇలాంటి ఫుడ్ ఫెస్ట్ నిర్వహించడం అభినందనీయం

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ నందు "జై కిసాన్ - జై జవాన్" థీమ్ తో నిర్వహించిన రైతు బజార్ ఫుడ్ పేస్ట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేశానికి రైతు,సైనికులు ఇద్దరూ ముఖ్యమేనని,రైతు - సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి నా అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,నాయకులు సంపత్ గౌడ్,చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు..





# విద్యార్థులు క్రీడా పోటీల్లో రాణించాలి:

బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని ది ఇంగ్లీష్ స్కాలర్స్ హైస్కూల్ వారు ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ %a% గేమ్స్ యొక్క ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా క్రీడా పోటీ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొమెంటోలనూ అందజేశారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని,అదేవిధంగా అన్ని క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి,కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి,మురళి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం,స్కూల్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..







# విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

## గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు

## నాణ్యమైన భోజనం అందకపోవడంతో రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబర్ 30 తెలుగు వెలుగు:**



గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం అనేక పోరాటాలు చేసిందని, ఇప్పుడు దీక్షా దివస్ స్ఫూర్తితో విద్యాలయాల రక్షణకు పోరాడుతామన్నారు.

# ఏమిటీ ఫెంగల్ ఎందుకు ఈ అలజడి?

**తెలుగు వెలుగు ప్రతినిధి**



తపాను పేరు చెబితే వణికిపోతాం. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధమైంది. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడించారు. పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత దీని వల్ల 7 రాష్టాల్లో వినాశనం కలగవచ్చు. ఈ క్రమంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలు, స్కూళ్లను మూసివేశారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచనలు జారీ చేశారు.ఈ తుపాను నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. శనివారం తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలు, కళాశాలలు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భారతదేశాన్ని ప్రభావితం చేసే రెండవ తుఫాను ఇది కావడం విశేషం. అంతకుముందు అక్టోబర్ చివరి రోజుల్లో తుపాను దానా వచ్చింది. ఇది ఒడిశా, మహారాష్ట్రలో విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు నవంబర్ నెలలో ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. దీని కారణంగా ప్రస్తుతం మొత్తం 7 రాష్ట్రాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో తమిళనాడు, పుదుచ్చేరి ప్రభుత్వాలు సహాయ శిబిరాలు ఏర్పాటు చేశాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ఈ నగరాల్లో ఎలాంటి పరీక్షలు లేదా కోచింగ్ తరగతులు ఉండవు. తమిళనాడు ప్రభుత్వం నవంబర్ 30 మధ్యాహ్నం నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్ , పాత మహాబలిపురం రోడ్ సహా ప్రధాన రహదారులపై ప్రజా రవాణా సేవలను నిలిపివేసింది. బీచ్‌కి దగ్గరగా వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసివేయ బడతాయి. ÷ంగల్ తుపాను సంభవించిన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా నవంబర్ 30న తమ ఉద్యోగులను ఇంటి నుంచి పని చేసేందుకు అనుమతించాలని ఐటీ కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,229 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో ఇప్పటి వరకు 164 కుటుంబాలకు చెందిన 471 మందిని సహాయక కేంద్రాల్లో ఉంచారు. చెన్నై, కడలూరు, మైలదుత్తురైలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు మోటార్ పంపులు, జనరేటర్లు, పడవలతో సహా అవసరమైన పరికరాలను కూడా మోహరించారు.ఫెంగల్ ప్రభావంతో తమిళనాడుతో పాటు ఏపీలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు. !

# రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

మొదటి పేజీ తరువాయి

రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 30 తెలుగు వెలుగు:**

తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యాభర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహా ఇటీవల అందజేశారు.

# ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకాగాంధీ

మొదటి పేజీ తరువాయి

సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690